వివాహ వేడుకల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఫణిగిరిలో వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

సూర్యాపేట టౌన్/నాగారం, మే 23 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం పలు చోట్ల జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. సూర్యాపేటలోని గండూరి జానకమ్మ ఫంక్షన్ హాల్‌లో బుస్స రామయ్య, రామలక్ష్మి కుమారుడు, ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్లో ఐతం రవీంద్ర వాణిశ్రీల కుమారుడు, నల్లగొండలోని లక్ష్మి గార్డెన్స్‌లో కోలగాని పర్వతాలు సుగుణ కుమారుడి వివాహ వేడుకలకు ఆయన హాజరయ్యారు. అలాగే నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని అంబయ్య కుమారుడు గుండగాని భరత్, విజయలక్ష్మి రిసెప్షన్ ఫణిగిరి గ్రామంలో జరుగగా దానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరయ్యారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేశ్, మారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కూరం వెంకన్న, దోమల బాలమల్లు, చిప్పలపల్లి చిరంజీవి, కన్నెబోయిన మల్లేశ్, తీగుళ్ల యాదగిరి, మహేశ్, అనిల్, బుర్రి సురేశ్‌రెడ్డి ఉన్నారు.

మొక్కలను కాపాడే బాధ్యత మహిళా సంఘం సభ్యులదే

నల్లచెరువు వద్ద మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

సూర్యాపేట టౌన్, మే 23 : చెరువుల ప్రాంతాల్లో మొక్కలు పెంచి వాటిని పరిరక్షించే బాధ్యతను ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించిందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమృత్ 2.0లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ ప్రోగ్రాంను శుక్రవారం పట్టణంలోని నల్లచెరువు తండా వద్ద నిర్వహించారు. చెరువు వద్ద మొక్కలు పెట్టే ప్రాంతాలను మహిళా సంఘం సభ్యులకు చూపించి మార్కింగ్ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని నర్సరీని సభ్యులకు చూపించి మొక్కలు ఎలా పెట్టాలి ఏ విధంగా సంరక్షించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ ఎం.కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఓ రాజారెడ్డి, మెప్మా టీఎంసీ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల ప్రాజెక్టు మ్యాప్ పరిశీలన

తొండ గ్రామంలో దేవాదుల ప్రాజెక్టు కాల్వల మ్యాప్ పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవ్ రావు

తిరుమలగిరి, మే 23 : దేవాదుల ప్రాజెక్టు నుంచి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం, తొండ గ్రామాలకు వచ్చే 11 ఆర్ కాల్వల మ్యాప్‌ను ఆర్డీఓ వేణుమాధవ్‌రావు. శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట తాసీల్దార్ హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

నరమేధాన్ని ఆపి మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరుపాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మే 23 : ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర బలగాలు చేపట్టిన నర మేధాన్ని తక్షణమే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేయడాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు పదే పదే చేసిన విజ్ఞప్తులను కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయని తెలిపారు. మావోయిస్టు రాజకీయాలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరుపాలని, పారా మిలటరీ దాడులను ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరుపాలని విజ్ఞప్తి చేశారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

మోతె : ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర బలగాలు చేపట్టిన నరమేధాన్ని తక్షణమే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్యలు జరుపాలని తెలిపారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసమే ఆపరేషన్ కగార్‌ను కేంద్రం చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తున్నారని తెలిపారు. దీనిని ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు.

చింతలపాలెం ఎస్ఐగా సందీప్‌రెడ్డి

చింతలపాలెం, మే 23 : చింతలపాలెం నూతన ఎస్ఐగా ఎన్. సందీప్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకుముందు నల్గొండ వన్‌టౌన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

PLOT FOR SALE
★సాగర్ రోడ్‌లోగల రెయిన్‌బో వెంచర్ ఫేస్-2 నందు 300 చ।।గల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. గజం: 5,500/- రూ.లు. సంప్ర।। 9885650635, 6281714883.
NT-329532

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన పద్ధతి...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: పల్లగొండ.
పల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777030 | హుజూర్‌నగర్: 9182777038

రోడ్లపైనే వాహనాల పార్కింగ్

- తిరుమలగిరిలో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- భారీ వాహనాలు సైతం ఈ మార్గం గుండా ప్రయాణం
- తరుచూ ప్రమాదాలు.. ట్రాఫిక్ జామ్

తిరుమలగిరి చౌరస్తాలో రోడ్లపై నిలిపిన వాహనాలు

తిరుమలగిరి, మే 23 : మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పట్టణాలకు వెళ్లేందుకు ఈ మార్గం ముఖ్య కూడలి కావడంతో ఇక్కడి నుంచి నిత్యం వందల వాహనాలు వెళ్తుంటాయి. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, జనగాం, భువనగిరి ప్రాంతాలకు ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు. ఈ క్రమంలో వాహనదారులు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. దీంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

రోడ్లపైనే వ్యాపారాలు..

చౌరస్తాలో ద్విచక్ర వాహనాలతోపాటు వివిధ వాహనాలను రోడ్లు పైన ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తున్నారు. షాపుల యజమానులు రోడ్లపైకి చొచ్చుకొని వచ్చి రేకులు, పందిళ్లు వేయడం కూడా ట్రాఫిక్ సమస్యకు ఓ కారణమవుతున్నది. దీనికితోడు చిరువ్యాపారులు రోడ్లపై అమ్మకాలు సాగించడం వల్ల నడవడానికి కూడా ఇబ్బంది ఏర్పడుతున్నది.

వారాంతపు సంతరోజు మరింత రద్దీ

మండల కేంద్రంలో ప్రతి బుధవారం జరిగే వారాంతపు సంతలో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. చౌరస్తాలో, సంతవద్ద రోడ్డుపై అస్తవ్యస్తంగా వాహనాలు పార్కింగ్ చేస్తుంటారు. పోలీసులు, అధికారులు రోడ్లపై వాహనాలు నిలుపకుండా చూడాలని, ట్రాఫిక్ నిబంధనల సూచనల బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై అస్తవ్యస్తంగా పార్కింగ్

చౌరస్తాలో రోడ్లపై అస్తవ్యస్తంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దాని వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. పోలీసులు రోడ్లపై వాహనాలు నిలుపకుండా చూడాలి. పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేయాలి.

-కొండా సోమయ్య, తిరుమలగిరి

రాంగ్‌రూట్‌లో వాహనదారులు

చౌరస్తాలోని నాలుగు కూడళ్లలో వాహనదారులు అవగాహన లేక రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నారు. రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలి. కొందరు యువకులు సాయంత్రం మద్యం సేవించి అతివేగంగా ద్విచక్రవాహనాలు నడుపుతున్నారు. అలాంటి వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకోవాలి.

-గఫార్, తిరుమలగిరి

25న కవిరాజ్ సంస్మరణ సభ

సూర్యాపేట టౌన్, మే 23 : మనం వికాస్ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25న దివంగత కవిరాజ్ సంస్మరణ సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రౌండ్‌లో సాయంత్రం 6గంటలకు నిర్వహించనున్నట్లు మనం వికాస్ వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 57వ వార్షిక కవి సమ్మేళనం నిర్వహించి ఉత్తమ కవితలు చదివిన కవులకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ కవిరాజ్ స్మారక సంచికను ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. ప్రముఖులు పాల్గొనే కవిరాజ్ సంస్మరణ సభలో కవులు, రచయితలు, సాహితీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మునగాల తాసీల్దార్‌గా రామకృష్ణారెడ్డి

రామకృష్ణారెడ్డి

మునగాల, మే 23 : మునగాల తాసీల్దార్‌గా బుసి రామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ తాసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఆలేరు తాసీల్దార్‌గా బదిలీ అయ్యారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాజకీయల పార్టీల నాయకులు సహకరించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

చివ్వెంల తాసీల్దార్‌గా ప్రకాశ్ రావు

చివ్వెంల : బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రకాశ్‌రావు

చివ్వెంల : మండల నూతన తాసీల్దార్‌గా ప్రకాశ్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పని చేసిన అధికారి సూర్యాపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తాసీల్దార్‌కు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మేళ్లచెర్వు తాసీల్దార్‌గా రాజేందర్ రెడ్డి

మేళ్లచెర్వు, మే 23 : మేళ్లచెర్వు తాసీల్దార్‌గా నూకల రాజేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన జ్యోతి మోత్కూర్‌కు బదిలీపై వెళ్లగా హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ రెడ్డి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

గీత కార్మికులకు బీమాపై అవగాహన కల్పించాలి

నూతనకల్, మే 23 : రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీతా కార్మికులకు అందిస్తున్న బీమాపై అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీమా పొందడానికి కావాల్సిన అర్హతలు ఎలా పొందాలనే విషయాలపై ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలని తెలిపారు. గీత కార్మికులు స్వయంగా బీమాకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసుకోలేరని, వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, రామచంద్రు, ఉప్పులయ్య, శేఖర్, రమేశ్, నాగలింగం, వీరేశం పాల్గొన్నారు.

ఫత్తేపురం వాసికి దళితరత్న అవార్డు

అవార్డు అందుకున్న ఆరె సైదులు

నేరేడుచర్ల, మే 23 : నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఆరె చిన్న సైదు లు దళిత రత్న అవార్డు పొందారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి సిద్ధం

పొనుగోడులో నిర్మాణం పూర్తయిన కమ్యూనిటీ హాల్

గరిడేపల్లి, మే 23 : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.10లక్షల నిధులతో ఈ భవనం నిర్మించారు. మాజీ సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి సమక్షంలో హాల్ నిర్మాణం పూర్తయింది. ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడనుంది. త్వరలో అధికారికంగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి తెలిపారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

- సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

సూర్యాపేట టౌన్, మే 23 : ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న డీఎంహెచ్ఓ కోటాచలాన్ని వెంటనే టెర్మినేట్ చేసి మెడికల్ మాఫియాను అరికట్టాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులో ఉంచాల్సిన బాధ్యతను విస్మరించి, తాయిలాలు తీసుకుంటూ ప్రైవేట్ యాజమాన్యాలకు విచ్చలవిడిగా అనుమతులు జారీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డీఎంహెచ్ఓపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ధనాన్ని జలగల్లా పీడిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలను అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులతో కఠినంగా శిక్షించాలని కోరారు. లేని పక్షంలో పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్‌కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, ఎస్‌కే గులాం, సంతోషి, కట్ట కల్పన, పేర్ల మల్లమ్మ, అంజయ్య, కట్టా రమేశ్, పాల్వాయి యేసు, బొజ్జ ముత్తయ్య, పాల్వాయి అనసూయ పాల్గొన్నారు.

పెదవీడు గ్రామ శివారులో ప్రమాదకర మూల మలుపు

ప్రమాదకరంగా మూల మలుపులు

- సూచిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు

మఠంపల్లి, మే 23 : మండలంలోని ప్రధాన రహదారిలో ప్రయాణించాలంటే ప్రజలు భయపడుతున్నారు. అత్యవసరమని ఎక్కడికైనా వెళ్లాల్సి వచ్చినా, అశ్రద్ధతో వాహనాలు నడిపినా ఇక అంతే సంగతులు. గమ్యం చేరడం గగనమే. మఠంపల్లి మండల కేంద్రం నుంచి మట్టపల్లి వైపు వెళ్లే దారిలో పెదవీడు గ్రామం వద్ద మూల మలుపు ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. మండల కేంద్రం నుంచి జాన్‌పహాడ్ వెళ్లే రహదారిలో కూడా మూల మలుపుతోపాటు అక్కడక్కడ రహదారుల వెంట బావులు ఉన్నాయి. ఈ రహదారుల్లో నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. అసలే ఇరుకు రోడ్లతో ఇక్కట్లు పడుతున్న నేపథ్యంలో రహదారుల మలుపులు, కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు మలుపుల వద్ద సూచిక బోర్డులు గానీ, హెచ్చరిక బోర్డులు గానీ ఏర్పాటు చేయలేదని, అందువల్లే నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

రోడ్లపై మలుపులు ఎక్కువగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదకర మలుపుల వద్ద సూచిక బోర్డులు లేవు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

– వర్రా మల్లారెడ్డి, మఠంపల్లి

మాజీ ఎమ్మెల్యే భగత్ అమెరికా ప్రయాణం

హాలియా, మే 23 : నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ శుక్రవారం అమెరికా బయల్దేరారు. ప్రవాస తెలంగాణ వాదుల ఆధ్వర్యంలో జూన్ 1న అమెరికాలోని డల్లాస్‌లో నిర్వహించబోయే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాట్ల పర్యవేక్షణకు గాను భగత్ అమెరికా వెళ్లారు. కేటీఆర్ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు అక్కడే ఉండనున్నట్లు తెలిసింది.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు

- అడిషనల్ కలెక్టర్ రాంబాబు

నూతనకల్, మే 23 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మండల కేంద్రంతోపాటు యడవెల్లి, వెంకెపల్లి, చిల్పకుంట్ల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంటాలు త్వరగా పూర్తి చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనివాస్ రావు, ఆర్ఐ హస్సాన్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

- జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్

వృత్యంతర శిక్షణలో మాట్లాడుతున్న డీఈఓ అశోక్‌కుమార్

గరిడేపల్లి, మే 23 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి కె.అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు 4వ రోజు వృత్యంతర శిక్షణ తరగతులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు 5 రోజుల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు మెళకువలు నేర్చుకొని చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. రెండో విడుత జూన్ 6 నుంచి జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా గరిడేపల్లి ట్రైనీ ఎస్ఐ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అసాధారణ ప్రవర్తనలు, సమయానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చత్రునాయక్, సువర్ణ, జిల్లా రీసోర్స్ పర్సన్ రాజశేఖర్, దయాకర్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, బాట సైదిరెడ్డి, చంద్రయ్య, హైమావతి, పద్మ, బాల స్వామి, సైదులు, రవినాయక్, శ్రీనివాస రాజు, లక్ష్మయ్య, శ్రావణి, రవీందర్, పాపయ్య, నాగేశ్వర్‌రావు, రావుల రాంబాబు, రాములు, అశోక్, ఉమ, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల పరిశీలన

పరీక్ష కేంద్రం వద్ద ఇంటర్ బోర్డు అధికారులు

సూర్యాపేట అర్బన్, మే 23 : జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను శుక్రవారం ఇంటర్ బోర్డు అధికారులు తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీలు చకిలం హేమచందర్, చిత్రం యాదగిరి జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లతోపాటు నెమ్మికల్, తుంగతుర్తి, నడిగూడెం, కోదాడ, హూజూర్‌నగర్, నేరేడుచర్ల పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు ఉంటే బోర్డు దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సీఎస్, డీఓలకు తగు సలహాలు సూచనలు చేశారు.

బాల కార్మికులను బడిలో చేర్పించాలి

బాల కార్మికులను బడిలో చేర్పించాలని కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న గమనం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు

కోదాడ, మే 23 : బాల కార్మికుల నిర్మూలనకు గమనం సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని చింతలపాలెం ఎంఈఓ నారపరాజు, శ్రీనివాస్ యుటిఎఫ్ డివిజన్ కార్యదర్శి సనత్ అన్నారు. బాల కార్మికులను బడిలో చేర్పించాలని గమనం సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గమనం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు అంకతి అనసూయను అభినందించారు. బాల కార్మికులు పనిచేస్తే నేరమని, వారిని గుర్తించి బడిలో చేర్పించాలని సూచించారు. ఈ ర్యాలీలో ఓరుగంటి నాగేశ్వర్‌రావు, రమాదేవి, చంద్రకళ, శ్రీనివాస్, జానీ, ప్రవీణ, సుజాత, వింధ్య పాల్గొన్నారు.

నేత్రదానంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన : ప్రసాద్

నల్లగొండ రూరల్, మే 23 : నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, అడ్వకేట్ ప్రసాద్, డాక్టర్ హరినాథ్ అన్నారు. మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన ఎర్రబోతు శాంతమ్మ (83) శుక్రవారం అకాల మరణం చెందగా కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలు సేకరించి మాట్లాడారు. మరణానంతరం మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచడం వల్ల 15 గంటల వరకు నేత్రదానం చేయొచ్చని, సేకరించిన కార్నియా అనే కంటి పొరను ఇద్దరి నుంచి నలుగురికి అమర్చి కంటి చూపును ప్రసాదించవచ్చని చెప్పారు. ఇప్పటి వరకు 122 నేత్రాలు, 244 కార్నియ పొరలు సేకరించినట్లు తెలిపారు. నేత్రద